క్లుప్తంగా

నేడు శ్రీపంచమి వేడుకలు

మల్కాజిగిరి: అనంత సరస్వతీ నగర్‌లోని జ్ఞాన సరస్వతీ అమ్మవారి ఆలయంలో గురువారం శ్రీపంచమి పర్వదిన వేడుకలు జరుగుతాయని ఈవో వెంకన్న, అర్చకులు రాజశేఖరశర్మ తెలిపారు. ఉదయం 6 గంటలకు అభిషేకం, 9 గంటలకు అక్షరాభ్యాసం, 11 గంటలకు సరస్వతీ హోమం ఉంటుందన్నారు.

ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలి



మంత్రికి వినతి పత్రం అందజేస్తున్న కార్పొరేటర్ జంగయ్యయాదవ్

బోడుప్పల్: చెంగిచర్ల ఒకటో డివిజన్‌లో ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ స్థానిక కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్ బుధవారం మంత్రి హరీష్‌రావుకు వినతి పత్రం అందజేశారు. అలాగే డివిజన్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రోడ్లు, ఇతర మౌలిక వసతుల కల్పనకు మంత్రి నిధుల నుంచి మంజూరు చేయాలని వినతిలో కోరారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించినట్లు కార్పొరేటర్ జంగయ్య యాదవ్ వెల్లడించారు.

కేలండర్ ఆవిష్కరణ



మల్కాజిగిరి: కుల వివక్ష పోరాట సమితి(కేవీపీఎస్) మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన కేలండర్‌ను బుధవారం మల్కాజిగిరిలో ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షుడు కృపాసాగర్, తెలంగాణ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోషియేషన్ రాష్ట్ర నాయకుడు నారాయణరెడ్డి, లక్ష్మణ్, మీనా, యాదగిరి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



మెట్టుగూడలోని గీత హ్యుందాయ్ షోరూమ్‌లో హ్యుందాయ్ కంపెనీ కొత్త మోడల్ కార్లను ఆవిష్కరించారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత తప్పనిసరి





వినాయక్‌నగర్ డివిజన్‌లో రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, ప్రసన్నాంజనేయస్వామి ఆలయ పాలకమండలి ప్రమాణ స్వీకారం

మౌలాలి: డివిజన్ పరిధిలో ప్రశాంత్‌నగర్‌లో జరుగుతున్న నాలా పనులను ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. స్థానికులకు ఇబ్బందులు కలగకుండా పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్, డీసీ రాజు, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఈఈ లక్ష్మణ్, జలమండలి జీఎం సునీల్‌కుమార్, డీఈ మహేష్, ఏఈ మధురిమ, మాజీ కార్పొరేటర్ జగదీష్‌గౌడ్, పిట్ల శ్రీనివాస్, సత్తయ్య, చందూ, సంతోష్, షకీల్, శైలేందర్, సంతోష్‌నాయుడు, కాలనీవాసులు ఉన్నారు.

అండాల్‌నగర్‌లో పర్యటన

మౌలాలి అండాల్‌నగర్‌లో కాలనీవాసులతో ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు సమావేశం నిర్వహించారు. కాలనీలో పెండింగ్‌లో ఉన్న రోడ్లను పూర్తి చేయాలలని, కాలనీ ట్రాన్స్‌ఫార్మర్ పోల్స్ షిఫ్టింగ్, తాగునీటి సమస్య తదితర సమస్యలను పరిష్కరించాలని కాలనీవాసులు కోరారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు జోనల్ కమిషనర్‌కు ఫోన్‌లో మాట్లాడి నిధులు మంజూరు చేయాలని కోరారు. నాయకులు అమీనుద్దీన్, ఆదినారాయణ, సందీప్, కాలనీ సభ్యులు ఉత్తమ్, శ్రీనివాస్‌రెడ్డి, బాలాజీ, మదన్ మోహన్, కృష్ణరావు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు ప్రాధాన్యం

వినాయక్‌నగర్ డివిజన్ వినాయక్‌నగర్, అనంతనగర్, వినోభానగర్‌లో రూ.1.32 కోట్లతో నిర్మించే సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మీతో కలిసి ప్రారంభించారు. ఈఈ లక్ష్మణ్, డీఈ లౌక్య, ఏఈ సత్యలక్ష్మీ, శ్రీనివాస్, సూరి, ఓంప్రకాష్, ఉపేందర్ రెడ్డి, ఫరీద్, ప్రభాకర్‌రెడ్డి, బాలకృష్ణగుప్తా, ఆగమయ్య, సంతోష్ రాందాస్, మోహన్‌రెడ్డి, నాగరాజు, లత, చంద్రకాంత్ , అరుంధతి ఉన్నారు.

నూతన కార్యవర్గం

మల్కాజిగిరి: ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ జవహర్‌నగర్‌లోని ప్రసన్నాంజనేయస్వామి దేవాలయం నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారం బుధవారం జరిగింది. ఎమ్మెల్యే మైనంపల్లి, కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్ ప్రమాణ స్వీకారానికి హాజరయ్యారు. చైర్మన్‌గా మాధవిముత్యంరెడ్డి, ధర్మకర్తలుగా సుబ్బారావు, పద్మజ, శ్రీశైలం, అంకిత్ ప్రమాణస్వీకారం చేశారు.

సంక్షేమ పథకాలకు ప్రాధాన్యం



రామంతాపూర్ డివిజన్ పరిధిలో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, కార్పొరేటర్

రామంతాపూర్: డివిజన్ పరిధిలోని ప్రగతినగర్, ఓల్డ్ రామంతాపూర్‌లో రూ.80 లక్షలతో చేపట్టే సీసీ రోడ్లు, వరదనీటి కాల్వ పనులను ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్ శ్రీవాణివెంకట్రావు జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో రాజకీయాలకు తావులేకుండా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. కార్పొరేటర్ శ్రీవాణి మాట్లాడుతూ.. డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను దశలవారీగా పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో ప్రగతినగర్, రామంతాపూర్ సంక్షేమ సంఘం నేతలతో పాటు జీహెచ్ఎంసీ డీఈఈ నాగమణి, బీఆర్ఎస్, బీజేపీ నేతలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ఉప్పల్: భరత్‌నగర్ కాలనీలో రూ.77 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు బుధవారం ఉప్పల్ కార్పొరేటర్ మందముల పరమేశ్వర్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఉప్పల్ సర్కిల్ ఇంజనీరింగ్, జలమండలి అధికారులు బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

అన్ని కుల సంఘాలకు ప్రాధాన్యం



అగర్వాల్ సాహితి సమాజ్ ట్రస్ట్ ఆత్మగౌరవ భవనానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులు

ఉప్పల్‌లోని బగాయత్ లేఅవుట్‌లో అగర్వాల్ సాహితి సమాజ్ ట్రస్ట్ వారికి ప్రభుత్వం కేటాయించిన ఆత్మగౌరవ భవన శంకుస్థాపనకు ముఖ్య అతిథిగా మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ హాజరై భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని కుల సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇచ్చిందన్నారు. కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, ఎమ్మెల్సీ దయానంద్‌గుప్త, గోపాల్ చరణ్, అగర్వాల్ మేనేజింగ్ ట్రస్ట్ చైర్మన్ కరోడి మాల్, రాజేష్ కుమార్ అగర్వాల్, కపూర్ చంద్, నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

18 ఏళ్లు నిండితే.. ఓటరుగా నమోదు చేసుకోండి



మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..



అల్వాల్‌లో ప్రతిజ్ఞ చేయిస్తున్న డీసీ నాగమణి

అల్వాల్: మల్కాజిగిరి డిగ్రీ కళాశాలలో బుధవారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకున్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ శైలజ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. 18 ఏళ్లు నిండిన వారు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బి.రాజు, జాతీయ సేవా విభాగం అధికారి డాక్టర్ ఎస్.రమేష్, జి.మల్లిక, ప్రభుత్వ పాలన విభాగం అధిపతి డాక్టర్ ఏ.చంద్రయ్య ఉన్నారు.

అల్వాల్ సర్కిల్ కార్యాలయం ఆవరణలో..

రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును 18 ఏళ్లు నిండిన ప్రతిఒక్కరూ కలిగి ఉండాలని అల్వాల్ సర్కిల్ ఉపకమిషనర్ నాగమణి అన్నారు. అల్వాల్ సర్కిల్ కార్యాలయం ఆవరణలో బుధవారం జాతీయ ఓటర్ల దినోత్సవం వేడుకలు నిర్వహించారు.

ఓటును వినియోగించుకోవాలి

బోడుప్పల్: ప్రతి పౌరుడు ప్రలోభాలకు గురికాకుండా ఓటును వినియోగించుకోవాలని బోడుప్పల్ మేయర్ సామల బుచ్చిరెడ్డి అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం బోడుప్పల్ నగర పాలక సంస్థ కార్యాలయంలో ఆయనతో పాటు అధికారులు, సిబ్బంది పాల్గొని ఓటరు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఓటు హక్కు ప్రాధాన్యంపై అవగాహన

మల్లాపూర్: ఓటు హక్కు వజ్రాయుధమని యువతకు ఓటు ప్రాధాన్యంపై అవగాహన కల్పించాలని



బోడుప్పల్ మేయర్ సామల బుచ్చిరెడ్డి తదితరులు

మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి బీఎల్ఓ అధికారులకు సూచించారు. మల్లాపూర్ వార్డు కార్యాలయంలో బుధవారం బీఎల్ఓలకు అవగాహన కల్పించారు.

సమస్యల పరిష్కారంలో విఫలం



ఇందిరానగర్‌లో సమస్యలు తెలుసుకుంటున్న రాగిడి లక్ష్మారెడ్డి

మల్లాపూర్: నాచారం డివిజన్ పరిధిలోని ఇందిరానగర్ కాలనీలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నేత రాగిడి లక్ష్మారెడ్డి స్థానిక సమస్యలు తెలుసుకునేందుకు పర్యటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇందిరానగర్ కాలనీలో డ్రైనేజీ సమస్య ఉందని, స్థానికులు అనారోగ్యానికి గురవుతున్నారని అన్నారు. సమస్యను పరిష్కరించడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు విఫలమయ్యారని విమర్శించారు. ముస్లింలకు గ్రేవ్ యార్డుకు స్థలాన్ని కేటాయిస్తానని హోంమంత్రి హామీ ఇచ్చి మరిచిపోయారని గుర్తుచేశారు. మేడ్చల్ జిల్లా మైనార్టీ సెల్ చైర్మన్ ఎండీ ఆశ్రూ, నాచారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మేడల మల్లికార్జున్‌గౌడ్, ఎస్సీ సెల్ చైర్మన్ హెచ్ఆర్ మోహన్, అలీమ్‌భాయ్, అజీమ్, యూసఫ్, మున్ని భేగం, భారతమ్మ, లీలావతి, లక్ష్మీ పాల్గొన్నారు.



వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు

కుషాయిగూడ: మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ, మంగపురం కాలనీలో వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. శ్రీవారి నామాల రూపంలో వివిధ రకాల పూలతో అలంకరించిన దృశ్యం అందరినీ ఆకట్టుకుంది. ప్రత్యేక పూజల అనంతరం బుధవారం స్వామివారి సూర్యప్రభ వాహన సేవ నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈఓ వెంకన్న తెలిపారు. కార్యక్రమంలో మల్లేష్‌గౌడ్, నర్సింగ్, మురళీచారి పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ఉర్సు ఉత్సవాలు



చర్లపల్లిలో ఉర్సు ఉత్సవాల్లో మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి

కుషాయిగూడ: చర్లపల్లి పారిశ్రామికవాడలోని హజ్రత్ మకదూమ్ మోహిద్దీన్ షా బాబా మజీద్‌లో జరిగిన ఉర్సు ఉత్సవాల్లో గ్రేటర్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి దంపతులు పాల్గొన్నారు. మజీద్ ఆవరణలో జెండా ఎగురవేసి ఉర్సు ఉత్సవాలను ప్రారంభించారు. అనంతరం దట్టీలు సమర్పించి పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, నాగిళ్ల బాల్‌రెడ్డి, నారెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేటర్.. డివిజన్ విజిట్..

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి



చిలుకానగర్‌లో సీసీ రోడ్ల పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ బన్నాల గీత తదితరులు

ఉప్పల్: చిలుకానగర్ డివిజన్ రాఘవేంద్రానగర్ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణ పనులను జీహెచ్ఎంసి అధికారులతో కలిసి స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ బుధవారం పరిశీలించారు. సీతారామ కాలనీ, ఎన్‌జీఆర్ఐ కాంపౌండ్ వాల్ నుంచి రాఘవేంద్రానగర్ కాలనీ, వినాయకటెంపుల్ వరకు నిర్మిస్తున్న డ్రైన్ పైపులైన్, నూతనంగా వేస్తున్న సీసీ రోడ్ల నాణ్యతను పరిశీలించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని సూచించారు కార్యక్రమంలో బన్నాల ప్రవీణ్, జగన్, రామానుజన్, అల్లిబిలీ మహేందర్, బింగి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

లాల్‌మియా బస్తీలో పర్యటన

అల్వాల్: వెంకటాపురం డివిజన్ పరిధిలోని లాల్‌మియా బస్తీ, విల్లా కమ్యూనిటీలో బుధవారం స్థానిక కార్పొరేటర్ సబితకిషోర్, జలమండలి మేనేజర్ రమేష్ పర్యటించారు. ఈ సందర్భంగా విల్లా కమ్యూనిటీలో యూజీడి పునర్ నిర్మాణ పనులు ప్రారంభించేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.

మురుగు కాల్వను మళ్లించండి

అల్వాల్: అల్వాల్ డివిజన్ పరిధిలోని ఆనందరావునగర్ కాలనీలోని చిన్నరాయుడి చెరువును స్థానిక కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా చిన్నరాయుడి చెరువుకు అనుసంధానంగా ఉన్న మురుగు కాల్వను మళ్లించాలని అధికారులకు సూచించారు. జలమండలి అధికారులు శేఖర్, కవిత, హరిబాబు, శ్రీనివాస్, శ్రీకాంత్ ఉన్నారు.



చిన్నరాయుడి చెరువును సందర్శిస్తున్న కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్‌రెడ్డి

మౌలిక వసతుల కల్పనకు కృషి

బోడుప్పల్: మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు 13వ డివిజన్ కార్పొరేటర్ దానగల్ల అనిత యాదగిరి అన్నారు. దేవేందర్‌నగర్ ఫేజ్– 2లో రూ.12లక్షలతో సీసీ రోడ్డు పనులకు బుధవారం ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దశలవారీగా తాగునీరు, రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి అధిక ప్రాధాన్యం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. నూతనంగా ఎన్నికైన అంబేడ్కర్ సంఘం కమిటీ అధ్యక్షుడు ముల్లోని కుంట్ల స్వామి, ప్రధాన కార్యదర్శి మొగిలిపాక శంకర్, కోశాధికారి గాదరి ఆరోగ్యంను ఆమె అభినందించారు. సీనియర్ నాయకులు గోపు రాము, జెన్న రాజు, భగవంతులు, ఉప్పలయ్య, నర్సమ్మ, ధర్మయ్య, దుర్గయ్య, ముత్యాలు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

మల్కాజిగిరి: రహదారి నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలని మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ ఇంజినీరింగ్ విభాగం అధికారులకు సూచించారు. ఆర్కే నగర్‌లో రూ.43 లక్షలతో చేపట్టే సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలని, నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు సూచించినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఏఈ మాధురి, రమేష్, మధు, సాయి, రాజు, ముత్తు, రాము తదితరులు పాల్గొన్నారు.



లాల్‌మియా బస్తీలో పర్యటిస్తున్న అధికారులు, నాయకులు

క్యాట్ ఒలింపియాడ్‌లో శ్రీచైతన్య ప్రతిభ



క్యాట్ ఒలింపియాడ్‌లో ప్రతిభ కనబర్చిన ఈసీఐఎల్ శ్రీచైతన్య విద్యార్థులు

కుషాయిగూడ: జాతీయస్థాయిలో జరిగే క్యాట్ ఒలింపియాడ్ పరీక్షల్లో ఈసీఐఎల్‌లోని శ్రీచైతన్య సీబీఎస్ఈ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. పాఠశాలకు చెందిన 126 మంది విద్యార్థులు మొదటి దశ పరీక్షల్లో ప్రతిభ కనబర్చి రెండో లెవల్‌కి అర్హత సాధించారు. వారిలో 16 మంది విద్యార్థులు 22 వేల నగదు బహుమతిని సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఏజీఎం కృష్ణ, ప్రిన్సిపల్ శ్రీనివాస్‌ప్రభు అభినందించారు.

కాంగ్రెస్ అభివృద్ధికి కృషిచేయాలి



రామంతాపూర్: కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ, సీనియర్ కాంగ్రెస్ నేత తవిడబోయిన గిరిబాబు తన జన్మదినోత్సవం సందర్భంగా బుధవారం టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీని ఉప్పల్ నియోజకవర్గంలో మరింత పటిష్టం చేసి వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలిచేలా కృషి చేయాలని సూచించారు.

విదేశీ విద్యార్థుల ప్రవేశ ప్రకటన విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూలో 2023–24 విద్యా సంవత్సరానికి విదేశీ విద్యార్థుల ప్రవేశాల ప్రకటన బుధవారం విడుదల చేశారు. డిగ్రీ, పీజీ, పీహెచ్‌డీ కోర్సుల్లో ప్రవేశాలకు ఫిబ్రవరి 1 నుంచి మే 31 వరకు దరఖాస్తు చేసుకోవాలని ఫారెన్ రిలేషన్ డైరెక్టర్ ప్రొ.అప్పారావు తెలిపారు. ఏప్రిల్ నుంచి ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలు జరగనున్నట్లు వెల్లడించారు.

విద్యార్థి అదృశ్యం



సాయికిరణ్(ఫైల్)

మల్లాపూర్: విద్యార్థి అదృశ్యమైన ఘటన నాచారం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. నాచారం ఇన్‌స్పెక్టర్ కిరణ్‌కుమార్ వివరాల ప్రకారం.. జగ్గదిరిగుట్ట పాపిరెడ్డినగర్‌కు చెందిన బుటుకూరి రామిరెడ్డి కూమారుడు సాయికిరణ్(16) నాచారం శ్రీచైతన్య స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్నాడు. మంగళవారం సాయంత్రం పాఠశాల నుంచి బయటకు వచ్చి ఇంటికి చేరుకోలేదు. స్కూల్ యూనిఫామ్, ఆరెంజ్ కలర్ స్కూల్ బ్యాగ్ ఉందని, ఆచూకీ తెలిస్తే నాచారం పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఇన్‌స్పెక్టర్ అన్నారు. తండ్రి ఫిర్యాదు మేరకు నాచారం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రూ.10 వేల ఫీజును తగ్గించండి

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూలో వన్‌టైం ఛాన్స్ పరీక్షకు హాజరయ్యే డిగ్రీ విద్యార్థుల రూ.10 వేల ఫీజును తగ్గించాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు బుధవారం రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మీనారాయణకు వినతి పత్రం ఇచ్చారు. వన్‌టైం ఛాన్స్‌లో పది వేల ఫీజు చెల్లించలేని వందలాది పేద విద్యార్థులు పరీక్షలకు దూరం అవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. వినతి ఇచ్చిన వారిలో సత్య, బాలరాజు, శ్రవణ్, శేఖర్, సాయి పాల్గొన్నారు.